ప్రజాశక్తి
బుధవారం 11 జనవరి 2023
5
శ్రీ సత్యసాయి

జూదాలపై నిఘా : డిఐజి

ప్రజాశక్తి-అనంతపురం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కోడి పందేలు, పేకాట ఇతర జూదాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని డిఐజి ఎం.రవిప్రకాష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కోడి పందేలు, జల్లికట్టు, జూద క్రీడలు నిర్వహించడం నిషేధమన్నారు. దీనిని అతిక్రమించి ఏవరైనా ఈ జూదం ఆడినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకుని భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని సిఐలు, ఎస్ఐలు గ్రామ పెద్దలుతో సమావేశాలు నిర్వహించి నిషేధిత జూదాలు, క్రీడలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కోడి పందేలు, ఇతర జూదాలు నిర్వహించిన వారిని ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. ఎక్కడైనా జూదాలు జరుగుతుంటే డయల్–100కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్ విస్తృత పర్యటన

◆ప్రభుత్వ భవనాలు, చౌకదుకాణాల పరిశీలన

◆సచివాలయాల తనిఖీ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలంతో పాటు హిందూపురం పట్టణంలో కలెక్టర్ బసంత్‌కుమార్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత రూరల్ మండలంలోని బాలంపల్లి, మలగూరు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను పరిశీలన చేశారు. అనంతరం నింకంపల్లిలో చౌకదుకాణాన్ని పరిశీలించారు. హిందూపురం మండలం కిరికెర–1, 2, 3 గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హిందూపురం మండలంలోని బాలంపల్లి, మలగూరు, కిరికెర గ్రామాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలను వెంటనే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇందులో ఎలాంటి ఆలస్యం ఉండరాదని, సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నింకంపల్లి ఎఫ్‌పి షాపును తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యాన్ని, నిత్యావసర వస్తువులను అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కిరికెరలో సచివాయాలను తనఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో సర్వీసులను మరిన్ని పెంచాలన్నారు. సచివాలయ ఉద్యోగులు నిర్ణీత సమయంలోగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను ప్రతిరోజూ నమోదు చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చేలా జాగ్రత్తగా పరిశీలన చేయాలన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. సచివాలయాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసరమైన సూచనలు సలహాలు అందించాలని, ఎరువులు, పురుగు మందులను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంద్రకుమార్, తహశీల్దార్ ప్రసాద్, సిఎస్‌డిటి హారతి, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణంలో బియ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రైతు కోసం 'జీవనరేఖ'

◆నిస్పృహలోనున్న వారికి భరోసా

◆ఆమిద్యాల రైతులతో అధికారుల సమావేశం

◆ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నిత్యం కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో వ్యసాయంపై ఆధారపడిన రైతన్న జీవితాలు దుర్భరంగా మారాయి. వ్యవసాయం కోసం పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నారు. దీంతో నిరాశ నిస్పృహకు లోనైన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్నదాతల ఆత్మహత్యల ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియా సైతం ఇస్తున్నాయి. అయితే తాజాగా జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా రుణభారంతో ఇబ్బందులు పడి నిరాశకుగురైన వారుంటే ముందుగానే గుర్తించి వారిలో మనోధైర్యం నింపే కార్యక్రమాన్ని 'జీవన రేఖ' పేరుతో చేపడుతున్నారు. దీనికి కింద ఆర్డీవో స్థాయి అధికారి ఒకరు బాధితులతో మాట్లాడి వారికి ఏ రకంగా ఆదుకోగలమన్నది పరిశీలించి చర్యలు చేపట్టే ప్రయత్నాన్ని ఈ కార్యక్రమం ద్వారా చేపట్టారు. ఆర్డీవో, తహశీల్దార్, ఎంపిడిఒ, ఐకెపి, వ్యవసాయాధికారులు అందరూ కలసి ఆ రైతుకుటుంబం ఆత్మహత్య వైపు వెళ్లకుండా రుణభారం నుంచి ఏ రకంగా బయటపడేయాలన్న దానిపై అవగాహన కల్పించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు మూడు రైతు కటుంబాలతో అనంతపురం జిల్లా ఉరవకొండ తహశీల్దారు కార్యాలయంలో గుంతకల్లు ఆర్డీవో జె.రవీంద్ర మాట్లాడారు. వారి బాధలు, సమస్యలను విన్నారు. ఆదుకుంటామని భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా బాధిత రైతు కుటుంబాలు వారి బాధలను అధికారుల వదద ఏకరువు పెట్టారు.

అప్పులవాళ్లు ఇబ్బందులు పెడుతున్నారు ...
గంగమ్మ, ఆమిద్యాల గ్రామం.

తన భర్త రామాంజినేయులు గతేడాది జులై 28వ తేదీన అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు ఎకరాలను కౌలుకు సాగు చేసేవాడు. పంట సాగు నిమిత్తం రూ.12 లక్షలు అప్పులయ్యాయి. వాటిని తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు వెంకటేశ్ ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కూతురిని పదవ తరగతికే చదువు మాన్పించేశాం. నేను, నా కూతురు పనికెళ్తేనే కుటుంబం గడుస్తుంది. ప్రభుత్వం నుంచి ఏడు లక్షల రూపాయలు పరిహారం ఇటీవలనే వచ్చింది. వచ్చిన దాంట్లో మూడున్నర లక్షల రూపాయలు బ్యాంకులో అప్పుకు కట్టేశాం. మిగిలిన రెండు లక్షల వరకు చిన్నచిన్న అప్పులు తీర్చాం. ఇంకా తొమ్మిది లక్షల వరకు అప్పు ఉంది. అప్పుల వాళ్లకు అంతా ఇవ్వలేం. కొంత ఇస్తామని వేడుకున్నాం. దీనిపై సిఐ అప్పులిచ్చిన వారిని పిలిపించి మాట్లాడినా వినటం లేదు. మొత్తం అప్పు కట్టాలంటున్నారు. అంతా కట్టే స్తోమత మా వద్ద లేదు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అప్పు చెల్లించే విధంగా చూడాలి అని గంగమ్మ ఆర్డీవోకు విన్నవించింది. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ డీఎస్పీతో మాట్లాడి అప్పులవారు ఇబ్బంది పెట్టకుండా చర్యలు చేపడతామని హామీనిచ్చారు. బతుకుదెరువు కోసం కిరాణ దుకాణం పెట్టుకునే విధంగా స్వయం సహాయక సంఘం ద్వారా కృషి చేస్తామని హామీనిచ్చారు.

ఆత్మహత్యే శరణ్యంగా ఉంది...
వెంకటేశ్, రైతు

తనకు మూడు ఎకరాల పొలముంది. మరో మూడు ఎకరాలు పెన్న అహోబిలం దేవాలయ భూములను కౌలకు తీసుకుని సాగు చేస్తున్నాం. పంటలు పండక అప్పుల బాధలు పెరిగాయి. ఐదు లక్షల వరకు అప్పు అయింది. తీర్చే మార్గం కనిపించడం లేదు. ఆత్మహత్యనే శరణ్యమనుకుంటున్నా అంటూ రైతు వెంకటేష్ ఆర్డీవో ఎదుట వాపోయాడు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధంగా ఆదాయ మార్గం పెంచుకునే విధంగా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. పాడి, పశుపోషణ ద్వారా ఆదాయం పెరిగే విధంగా కృషి చేస్తామని, అధైర్యపడొద్దని హామీనిచ్చారు.

ప్రభుత్వం నుంచి సహకారం
ఆర్డీవో జె.రవీంద్ర

రైతులకు అండగా ప్రభుత్వంతోపాటు, అధికార యంత్రాంగం అండగా ఉంటుంది. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు. అవసరమైన సహకారాన్ని అందించేందకు కృషి చేస్తాం. 'జీవనరేఖ' ద్వారా వచ్చిన సమస్యలను కూడా పరిశీలించి ఉన్నతాధికారులతో మాట్లాడటమే కాకుండా అన్ని శాఖల సమన్వయం చేసుకుని రైతుకు భరోసా కల్పిస్తాం.

అందరం అండగా నిలుద్దాం
భానుజ, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి.

నిరాశ నిస్పృహలోకెళ్లి రైతులు ఆత్మహత్యలు చేసుకోక ముందే వారికి భరోసాని కల్పించడంలో భాగంగా రైతుమిత్ర పేరుతో కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ పద్ధతిని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ దృష్టికి తీసుకెళ్తే ఆయన చొరవ చూపి 'జీవన రేఖ' అని పేరు పెట్టి అధికార యంత్రాంగాన్ని భాగస్వామ్యులను చేశారు. దీని వలన ఇబ్బందుల్లో ఉన్న రైతాంగానికి కొంత వరకైనా తోడ్పాటు సహకారాన్ని అందించేందుకు వీలు కలుగుతుంది. మొదటి కార్యక్రమంగా ఉరవకొండలోని ఆమిద్యాలలో చేపట్టాం. ఇక్కడ ఇప్పటి వరకు జరిగిన రైతు ఆత్మహత్యల్లో అత్యధికంగా నమోదయిన గ్రామంగా ఆమిద్యాల ఉంది. ఈ ఒక్క గ్రామంలోనే తొమ్మిది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అందుకే ఇక్కడి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇది మరింత విజయవంతమై రైతు ఆత్మహత్యల్లేని జిల్లాగా మార్చేందుకు అందరం కలసి కృషిచేద్దాం.

రైతు కుటుంబంతో ఆర్డీవో తదితరులు

జీవనరేఖ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లు విడుదల చేస్తున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

కొత్తచెరువు : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ విమర్శించారు. సిఐటియు జాతీయ మహాసభలు బెంగళూరులో జరుగుతున్నందున వారి పిలుపుమేరకు కొత్తచెరువు లోనిమార్కెట్ యార్డ్ వద్ద సిఐటియు స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు బెంగళూరులో జాతీయ మహాసభలు జరుగుతున్నందున కార్మికులు రైతులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోనివచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నియంత ధోరణి అవలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌస్ లాజం, బాబావలి, గంగాధర్, హమాలీ యూనియన్ నాయకులు జయరాం శంకర్ రెడ్డి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

పెనుకొండ : కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ విమర్శించారు. మంగళవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సిఐటియు 17వ ఆలిండియా మహాసభలు ఈనెల 18 నుండి 22 వరకు బెంగళూరులో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభ జయప్రదం చేయాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరంగా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు వెంకటేష్, రిక్షా నర్సింహులు, గంగరత్నమ్మ, ముత్యాలు, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాగరాజు, హనుమంతు, ఆటో యూనియన్ నాయకులు తిప్పన్న, వజ్రం నాగప్ప, మురళి, ఆశ వర్కర్స్ యూనియన్ అలివేలమ్మ ,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు బావమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : కార్మికుల పక్షాన సిఐటియు నిరంతరం పోరాడుతూనే ఉంటుందని సత్యసాయి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. సిఐటియు ఆవిర్భావం సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో సమీపంలో హమాలీల యూనియన్ కార్యాలయం వద్ద ఎర్రజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికులను ఏకం చేయడానికి వారి హక్కుల పరిరక్షించడానికి పోరాటాలు చేస్తామన్నారు. ఈనెల 18 నుంచి 22 వరకు బెంగుళూరులో సిఐటియు మహాసభలు జరగనున్నాయని కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌస్ లాజాం, పైపల్లి గంగాద్రి, మున్సిపల్ కార్మికులు, హమాలీలు పాల్గొన్నారు.

హిందూపురం : రాజ్యాంగం కల్పించిన నిరసన, ఆందోళన తెలిపే హక్కును హరించే విధంగా ప్రజల గొంతును నొక్కి వైసిపి ప్రభుత్వం తెచ్చిన జీవో :1ని తక్షణం రద్దు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప డిమాండ్ చేశారు. జీవో :1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిరసన తెలిపారు. సిఐటియు కార్యాలయం నుంచి బాలాజీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా తహశీల్దార్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరసింహప్ప, మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు జగదీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, ఆటో యూనియన్ నాయకులు నాగరాజులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కును, ప్రజల భావప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా జీవోలు తేవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను కార్మికులు, రైతులు, ఉద్యోగులు, ప్రజలు ఐక్యంగా పోరాడి తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు పి.జగదీష్, రామకష్ణ, అత్తర్ బాబా, జబి, చంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, ఆనందప్ప, ఆటో యూనియన్ నరేష్, సాదిక్ పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో మురుగు కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-హిందూపురం

కులం, మతం, పార్టీ అన్నవి చూడకుండా అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్సీ మొహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. పట్టణంలోని 27వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అవి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం నాయకులు ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్దకు రావడం జరిగేదని, గెలిచిన తర్వాత పట్టించుకునేవారు కాదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, కౌన్సిలర్ నాగేంద్రమ్మ, వైస్ ఛైర్మన్ జబీవుల్లాతో పాటు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వండి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘం శ్రీకంఠపురంలో భారత స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని వడ్డెర సంఘం నాయకులు కోరారు. మంగళవారం ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ప్రసాద్‌లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని వీరోచిత పోరాటం చేసిన వీరుడు అన్నారు. వడ్డెర జాతి కోసం ఎంతో కషి చేసిన ఓబన్న విగ్రహం హిందూపురంలో ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు రంగప్ప, ప్రసాద్, నాగరాజ్, వెంకటేష్ కోట, అక్కులప్ప, దుర్గ నవీన్, శ్రీనివాసులు, గంగప్ప, శివగోవింద్, సునీల్ కుమార్, గురుశంకర్, రాజా, వంశీ, చిన్న పాల్గొన్నారు.

గర్భిణులకు భోజన సౌకర్యం

పెనుకొండ : మండలంలోని గుట్టూరు ప్రాథమిక కేంద్రానికి చికిత్స నిమిత్తం మంగళవారం వచ్చిన గర్భిణులకు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ ప్రతి నెల గర్భిణులకు పౌష్టికాహారం, భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచి సూర్యనారాయణ, త్రివేంద్ర నాయుడు, మావటూరు గోపాల్, డికె. సుబ్రహ్మణ్యం, వాసుదేవ రెడ్డి, వీరచిన్న, శెట్టిపల్లి మంజు పాల్గొన్నారు.

'ఉచిత బియ్యం'కు నగదు వసూలు

ఆందోళనకు దిగిన గ్రామస్తులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

ప్రజా పంపిణీ వ్యవస్థద్వార పంపిణీ చేసే ఉచిత రేషన్ బియ్యానికి ఎండియూ వాహనదారుడు డబ్బులు వసూలు చేస్తున్నాడని మండలంలోని చెన్నేపల్లి కార్డుదారులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై కూర్చొని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఆర్ఐ దుర్గేష్, విఆర్ఒ ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని లబ్దిదారులతో విచారించారు. తమ వద్ద బియ్యానికి డబ్బులు వసులు చేయడంతో పాటు కందిపప్పు 68 రూపాయాలకు ఇవ్వల్సి ఉండగా 75 వసులు చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. దీంతో ఎండియు వాహనదారుడు తాను డబ్బులు తీసుకున్న విషయాన్ని ఆంగీకరించాడు. తప్పుచేశానని ఒప్పుకున్నాడు. దీంతో తీసుకున్న డబ్బులు వెనక్కు ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. అవినీతికి పాల్పడిన ఎండియు ఆపరేటర్‌పై లిఖిత పూర్వకంగా గ్రామస్తులు ఫిర్యాదు ఇస్తే పై అధికారులకు పంపి చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, అక్కులప్ప, నీరగంటి చౌడప్ప, నరసింహప్ప, టీడీపి నాయకులు విశ్వనాధ్ రెడ్డి, ఐటిడిపి నాగరాజు, నరేంద్ర, గంగప్ప, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

సమస్యలపై గళమెత్తిన సర్పంచులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆయా గ్రామాల సర్పంచులు మండలమీట్‌లో గళమెత్తారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సర్వసభ్య సమావేశంలో సర్పంచులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. గ్రామ పంచాయతీలో సమస్యలతో సతమతమవుతున్నామని వాటిని వెంటనే పరిష్కరించాలని టిడిపి సర్పంచులు సమావేశంలో క్రింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో జరిగే సమావేశాలలో ప్రోటోకాల్ పాటించలేదని బొంతలపల్లి సర్పంచి శ్రీనివాసులు, కప్పల బండ సర్పంచి చిన్న పెద్దన్న, పైపల్లె సర్పంచి ప్రవీణ్ కుమార్, వెంకట గారి పల్లి సర్పంచి లక్ష్మీదేవి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించలేదని పథకాల పంపిణీలో గ్రామ సర్పంచులు కాకుండా వైసిపి కార్యకర్తలు పంపిణీ చేసి ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కారని వాపోయారు. స్పందించిన ఎంపిపి మాట్లాడుతూ జరిగిన తప్పులకు క్షమాపణలు చెబుతున్నామని మరొక్కసారి ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. సమస్యలను సామరస్యంగా పరిశీలించుకుందామని ప్రోటోకాల్ పాటించే విధంగా అధికారులకు, రాజకీయ నాయకులకు ఆదేశాలు ఇస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు పార్టీలకతీతంగా అందజేస్తామని నిరసన విరమించుకోవాలని కోరారు. దీంతో సమస్య సమిసి పోవడంతో మండల సర్వసభ్య సమావేశం యధావిధిగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి, సనావుల్లా, ఎఒ వెంకటబ్రహ్మాం, డిటి నరసింహులు, ఎంఇఒ వెంకట రమణ నాయక్, వైద్యులు నాగార్జున, మండలంలోని సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు, నాయకులు

హమాలీలకు కూలి రేట్లు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి -పెనుకొండ

సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంపుదల జీవోను విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సివిల్ సప్లై స్టాక్ పాయింట్ గోడౌన్ వద్ద మోకాళ్లపై అర్ధనగ్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ హమాలీలకు కూలి రేట్ల అగ్రిమెంట్ ముగిసి దాదాపుగా సంవత్సరమైందన్నారు. కూలి రేట్లు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి దాదాపుగా 5 నెలలు అవుతున్నప్పటికీ జీవో విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన కూలి రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని, జనవరి 2022 నుంచి పెరిగిన కూలి రేట్లు అరియర్స్ తో సహా చెల్లించాలని, పిఎఫ్ కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో విడుదల చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు సలీం, హనుమంతు, రఫిక్, బాబు, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కొత్తచెరువులో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కదిరిలో నిర్వహించిన ఆందోళనలో అంగన్వాడీలు

గర్భిణులకు భోజన సౌకర్యం : అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కరించాలన్న డిమాండ్‌తో అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని ఫేస్ యాప్ ను వీరికి వర్తింపజేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ రామాంజనేయ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌస్, గంగాధర్, బాబావలి, అంగన్వాడీ ప్రాజెక్టు వర్కర్లు మణెమ్మ, అనంతమ్మ, షర్మిల, ఉమాదేవి, రాధా, సరస్వతి, సుధా తదితరులు పాల్గొన్నారు

నల్లమాడ : పరిష్కారానికి నోచుకోని తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు మంగళవారం నల్లమాడలో ధర్నా నిర్వహించారు. సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. పర్యవేక్షణ పేరిట అంగన్వాడీలను వేధించడం అధికమైందన్నారు. గ్రామాలలో నెట్ సౌకర్యం లేక ఫోన్లు పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు ఏమాత్రం పనిచేయలేదన్నారు. ఫేస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలంటూ ఒత్తిడి అధికమైందన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న టిఎ, డిఎల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు గోవిందు, ఐసిడిఎస్ ప్రాజెక్టు లీడర్, సిఐటియు మండల నాయకురాలు రంగమ్మ, సెక్టార్ లీడర్లు మేరీ సుజాత, లక్ష్మీదేవి, పద్మావతి, మండల పరిధిలోని అంగన్వాడీల్లు పాల్గొన్నారు.

లేపాక్షి : తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ బాబుకు సమర్పించారు. ఈ కార్యక్రమంంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ధనమ్మ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, ప్రాజెక్టు నాయకులు సువర్ణ, సంధ్య, సరోజ, పద్మావతి, రామలక్ష్మమ్మ, సిఐటియు నాయకులు జిఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్ అలీ, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు.కదిరి పడమర ప్రాజెక్టు లో ఏళ్ల తరబడి కూరగాయల బిల్లులు, వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

పెనుకొండ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ స్వర్ణలతకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల నాయకులు తిప్పన్న, వజ్రం నాగప్ప, మురళి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మాబున్నీసా, వరలక్ష్మి, మీనా తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసువచ్చిన జీవో నంబర్ 1దూర్మార్గపు జీవో అని అన్నారు. సిపిఎం మండల నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న కార్యకర్తలతో కలసి మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం బయట నినాదాలు చేశారు. దీంతో విషయం తెలుసుకొన్న డిటి ఖలీల్ బయటికి వచ్చి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని టిడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలనాయకులు రమణ, కార్యకర్తలు అనిత, అనూష, జలనాగవేణి, లక్ష్మీదేవి, అంజినమ్మ, జయమ్మ, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : అంగన్వాడీలకు పేస్ యాప్‌ను రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ నాగరాజుకు సమర్పించారు. అనంతరం సిఐటీయు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ బస్టాండ్ వద్ద సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షులు లక్ష్మి నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శోభ రాణి, వనజ, రామతులసి, దేవి, పద్మావతి, ఈశ్వరమ్మ, ఆటో యూనియన్ నాయకులు రెహమతుల్లా స్వచ్ఛభారత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గుప్త నిధుల వేటగాళ్లు అరెస్టు

తనకల్లు : మండల పరిధిలోని చెక్కవారిపల్లి సమీపంలో కోదండ రాముడి గుడిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపడుతున్న వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఆలయంలో దుండగులు తవ్వకాలు జరుపుతుండగా శబ్దాలు వినపడడంతో గ్రామస్తులు అక్కడ వెళ్లి చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని గుప్త నిధులు వేటగాళ్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఎనిమిది మంది గుప్త నిధుల వేటగాళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రాంభూపాల్ యాదవ్ తెలిపారు.మరికొంతమంది పరారయ్యారని వారిని కూడా అరెస్టు చేస్తామని చెప్పారు. నిందితుల నుంచి ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

వృద్ధుడు ఆత్మహత్య

గోరంట్ల : పట్టణంలో వినాయక్ నగర్‌లో నివాసమున్న ఆదినారాయణ రెడ్డి (65) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. ధర్మవరం మండలం కనుముక్కల గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి కుటుంబం 8 సంవత్సరాల క్రితం గోరంట్లకు వచ్చి వినాయక నగర్లో నివాసముంటోంది. ఆదినారాయణ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నొప్పులు భరించలేక మంగళవారం క్రిమిసంహారక మందులు తాగి అపస్మారక స్థితిలో ఉండడంతో భార్య గమనించి అనంతపురం ఆస్పత్రికి చికిత్స తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదినారాయణరెడ్డి మృతిచెందాడు. మృతుని భార్య రామచంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాలిక అదృశ్యం

కొత్తచెరువు : మండల పరిధిలోని అప్పలవాండపల్లికి చెందిన చెన్నప్ప నాయక్ మూడవ కుమార్తె పూజబాయ్ 17 అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందన్నారు,. ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం తమ అక్క గారి ఇంటికి బాగేపల్లికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిందని అయితే అక్కడికి వెళ్లలేదని చెప్పారు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ధర్మవరంలో చోరీ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని మారుతినగర్లోని రామాలయంలో గురు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... పట్టణంలోని మారుతీనగర్‌లో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రామాలయానికి ఉన్న ఇనుప గ్రిల్‌ను వంచి లోపలికి ప్రవేశించి హుండీలోని రూ.10వేలు నగదును అపహరించుకుని వెళ్లారు. మంగళవారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వెళ్లగా ఆలయంలో దొంగతనం జరిగినట్టు భావించి వెంటనే టూటౌవ్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో ఎఎస్ఐ దోనాసింగ్ సిబ్బందితో వెళ్లి ఆలయంలో చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆలయ కమిటీసభ్యులు శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి షటిల్ టోర్నీ

ధర్మవరం టౌన్ : స్థానిక ఎమ్మార్సీ ఆవరణంలో బుధవారం నుంచి షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షటిల్ క్రిష్ణప్రసాద్ తెలిపారు. ఈ టోర్నీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతికి రూ.10వేలు, రెండవ బహుమతికి రూ.5 వేలు, మూడవ బహుమతికి రూ.2వేలు, నాల్గవ బహుమతిగా వెయ్యిరూపాయలు అందజేస్తామని అన్నారు. ఈ టోర్నీ ఫైనల్లో విజేతలుగా నిలిచినవారికి క్రికెట్ అసోషియేషన్ మండల అధ్యక్షుడు వడ్డేబాలాజీ, రవిచంద్ర శిల్క్ హౌస్ యజమాని నిమ్మ చంద్ర, శ్రీసాయి డిగ్రీకళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా, సీతారామయ్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సీతారామయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేస్తామన్నారు..

యోగి వేమన జయంతి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

గాండ్లపెంట : మండల పరిధిలోని కట్టారుపల్లిలో నిర్వహించే యోగి వేమన జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా టూరిజం శాఖ మేనేజర్ నాగేశ్వర్ రెడ్డి. డివిఎం చంద్రమౌళి, టూరిజం శాఖ ఈశ్వరప్ప మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల19వ తేదీ శ్రీ యోగి వేమన జయంతి ఉత్సవాలలో టూరిజం శాఖ మంత్రి రోజా పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి . రవి, ఎంపీడీవో డి. అంజినప్ప, ఎంపిపి తాతం జగన్మోహన్, వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కె. భాస్కర్ రెడ్డి, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో కదిరి విద్యార్థిని సత్తా

కదిరి టౌన్ : 23 వ జాతీయ స్థాయి స్క్వ మార్షల్ ఆర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్ లో జరిగిన జాతీయ పోటీలలో కదిరి పట్టణం రాణిపేట స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రోష్ని స్క్వ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో సత్తా చాటారు. అండర్ 14 క్యాటగిరిలో గ్రూప్ ఖవానకీలో బంగారు పతకాన్ని, లోబో –37 కేజీల విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. సౌత్ ఏషియన్ పోటీలకు అర్హత సాధించి మెడల్స్ సాధించిన రోష్నికి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో మెడల్స్ ను గెలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

నేడు సత్యసాయి విద్యార్థుల స్పోర్ట్స్ మీట్

పుట్టపర్తి అర్బన్ : సత్యసాయి విద్యార్థులు బుధవారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు హిల్ వ్యూ స్టేడియంలో ఆటల పోటీలు నిర్వహిస్తారు. మోటార్ సైకిల్ విన్యాసాలు, కత్తి సాము, వివిధ రకాల నృత్యాలు ఉంటాయి. సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరు గంటల వరకు చిన్నారులు కర్రసాము, వివిధ రకాల నృత్యాలతో అలరించనున్నారు. వీటిని చూడడానికి సత్యసాయి భక్తులతో పాటు పుట్టపర్తి పరిసర గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివస్తారు. ప్రతి ఏటా జనవరి 11న ఈ ఆటల క్రీడలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఆటలను సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, ట్రస్టు సభ్యులు ప్రారంభిస్తారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

బత్తలపల్లి : రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పోట్లమర్రి పంచాయతీ పరిధిలోని వేల్పుదుడుగు గ్రామంలో నిర్వహించిన 'గుడ్ మార్నింగ్ ధర్మవరం' కార్యక్రమంలో ఆయన ఆపల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదే సమయంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఎంపీటీసీ తప్పిట ఆంజనేయులు, సర్పంచి అక్కిం దామోదర్, ఉప సర్పంచి కోళ్ల మొరం చెన్నక్రిష్ణారెడ్డి, నాయకులు హనుమంతరెడ్డి, దామోదర్ రెడ్డి, పాలక్రిష్ణారెడి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

ధర్మవరం టౌన్ : మండల పరిధిలోని నాగలూరు వద్ద ఉన్న రూపారాజా పిసిఎంఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసు, పల్లె ఆడపడచు, గంగిరెద్దులవాళ్ల వేషదారణలతో అలరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్లు రూపారాజాకృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ శైలజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత మహిళకు ఆర్థికసాయం

కదిరి టౌన్ : పట్టణంలోని 35 వార్డు కుమ్మరివాండ్ల పల్లికి చెందిన పేద మహిళ శోభకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ 35 వ వార్డు ఇన్‌ఛార్జి కొయ్య రాజేంద్ర నాయుడు ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం శోభకు ఇటీవల పింఛను రద్దు చేసింది. ఒంటరి మహిళ అయిన శోభ ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో విషయం తెలుసుకున్న కందికుంట వెంకటప్రసాద్ వెంటనే స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మందాల గోపాల్, నాగేష్, మనోహర్, గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో యువత పాత్ర కీలకం

నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పెనుకొండ నాయకులు

ప్రజాశక్తి రొద్దం

తన పాదయాత్రలో యువత పాత్ర కీలకమని టిడిపి జాతీయ నాయకులు నారా లోకేష్ అన్నారు. హైదరాబాద్‌లోని నారాలోకేష్ స్వగృహంలో పెనుకొండకు చెందిన టిడిపి నాయకులు నారాలోకేష్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ త్వరలో తాను చేపట్టబోయే యువగళం పాదయాత్రలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువత కీలక పాత్ర పోషించాలన్నారు. పెనుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పార్థసారథి ఆధ్వర్యంలో యువగళం పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని ఈసందర్భంగా నారాలోకేష్‌కు చెప్పినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈసందర్భంగా కార్యకర్తల కష్టనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పని చేసే వారికి అండగా ఉంటానని, వారికే భవిష్యత్ ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. నారాలోకేష్‌ను కలిసిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరికృష్ణ, ఈడిగ నరసింహమూర్తి, గోనుగుంట్ల ప్రశాంత్, నాగలురు రాజు, శివ, కోగిర జయకృష్ణ, పెద్దిపల్లి అంజి, రాణా ప్రతాప్, కొల్లయ్య తదితరులు ఉన్నారు.

ఎకరాకు రూ.10 లక్షలు ఇవ్వాలి

నంబులపూలకుంట : రిజర్వాయర్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ఎకరాకు రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని రైతులు కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎస్‌డిసి సుధారాణి, ఎస్‌డిటి ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో మండలంలోని మరికొమ్మదిన్నె రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ కొరకు దాదాపు 70.58. ఎకరాలు భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం కోసం అభిప్రాయ సేకరణ చేశారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఒక్కసారిగా భూమి కోల్పోతే తిరిగి సంపాదించడం కష్టతరంగా ఉంటుందని శాశ్వత ఉపాధిని కూడా కోల్పోతామని అన్నారు. అందుకుగాను సాగునీరు కింద ఉండే భూములకి ఎకరాకు రూ. 10 లక్షలు, వర్షాధార భూములకు ఎకరాకు రూ. 8 లక్షలు ఇవ్వాలని కోరారు. రైతుల విన్నపాన్ని జెసి దృష్టికి తీసుకుపోతామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా కొంతమంది రైతులు భూములకు సంబందించి ఎలాంటి ఆధారం లేకుండా సాగు చేస్తున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. భూమిలో సాగులో ఉన్నట్లు రెవెన్యూ అధికారులతో సర్టిఫికెట్ తీసుకువస్తే వారికి కూడా నష్టపరిహారం అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ అధికారి యువ తేజ, తహశీల్దార్ రవి నాయక్, మరికొమ్మదిన్నె ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, తదితరులు

'ప్రజాశక్తి' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ప్రజాసమస్యలను వెలికితీస్తూ నిజాయితీగా, నిర్భయంగా వార్తలను ప్రచురించే సామర్థ్యం ఉన్న పత్రిక ప్రజాశక్తి దినపత్రిక అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ప్రజాశక్తి 2023 నూతన క్యాలెండర్‌ను పట్టణంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి నివాసంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కార్పొరేట్ పత్రికలకు పోటీగా ప్రజాశక్తి దినపత్రిక నిలుస్తూ కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన బడుగు, బలహీన మైనార్టీ వర్గాల ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావటం అభినందనీయమన్నారు. ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జెసిబి రమణ, నాయకులు బాలం గోపాల్ తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తచెరువు : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచి రాధా నాగరాజు తెలిపారు, మేజర్ గ్రామపంచాయతీ ఆవరణములో మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి రూపొందించిన నూతన సంవత్సర నవరత్నాల క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల పథకాలను ఈ క్యాలెండర్ లో ముద్రించారన్నారు, ప్రభుత్వం దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు ఈ క్యాలెండర్ లోని మండలంలోని ప్రతి ఇంటికి వీటిని అందజేయాలని వాలెంటరీలకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, నాగభూషణ్, శ్యాంసుందర్ రెడ్డి, మటన్ శంకర్, షాజహాన్, రఫీ, గిరిబాబు, సుబ్బారావు, రామచంద్ర, వెంకట్రాముడు, ఎల్లప్ప, మధు తదితరులు పాల్గొన్నారు

డ్రిప్ ఇరిగేషన్‌పై రైతులకు అవగాహన

చిలమత్తూరు : స్థానిక కొడికొండ ఆర్‌బికెలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో డ్రిప్ ఇరిగేషన్ పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగ్రి అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ రమణ రెడ్డి హాజరయ్యారు. డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి ద్వార పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఉ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి వంశీక్రిష్ణ, వైసిపి నాయకులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌ॥ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి:కదిరి

O.S.No.698/2019

Between:

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, కదిరి, Rep by its Chief Manager, Kadiri. ...Plaintiff

ఎద్దుల శ్రీకాంత్ మరియు ఇతరులు

D1) ఎద్దుల శ్రీకాంత్ S/o లక్ష్మన్న, R/at Door No.12-226, అంబేద్కర్ నగర్, కదిరి టౌన్ మరియు మండలం, శ్రీసత్యసాయి జిల్లా. ...Defendants

పై దావాలో D1 ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలోని వాది (ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, కదిరి వారు) D1 ప్రతివాది అయిన మీ పైన బ్యాంకు కు రావలసిన లోను మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా వేసియున్నారు. పై దావాను ఘనమైన కోర్టువారు 10-02-2023 తేదీన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరు 10-02-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకి స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టువారు పై దావాను మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:10-02-2023

జి.గురులింగస్వామి, బి.ఏ., బి.ఎల్.,
వాదితరపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ గౌ॥ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి:కదిరి

O.S.No.318/2017

Between:

చెరువు వైష్ణవి D/o నరేంద్రరెడ్డి, మైనర్, Rep by next friend Mother సి.రుమా రేవతి W/o నరేంద్రరెడ్డి, Residing at చెర్లోపల్లి, పుట్టపర్తి మండలం ...Plaintiff

మరియు

చెరువు పెద్ద నరిసిరెడ్డి మరియు ఇతరులు

D2) చెరువు మంజుల D/o చెరువు పెద్ద నరిసిరెడ్డి, R/at Door No.16-14, నల్లమాడ క్రాస్, నల్లమాడ మండలం. ...Defendants

పై దావాలోని 2వ ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలోని వాది చెరువు వైష్ణవి D/o నరేంద్రరెడ్డి Rep. by next friend Mother సి.రుమా రేవతి W/o నరేంద్రరెడ్డి Residing at చెర్లోపల్లి, పుట్టపర్తి మండలం. D2 ప్రతివాది అయినా మీ పైన భాగపరిష్కారపు దావా పై కోర్టులో వేసియున్నారు. పై దావాను ఘనమైన కోర్టువారు 20-01-2023 తేదీన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరు 20-01-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకి స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టువారు పై దావాను మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:20-01-2023

జి.గురులింగస్వామి, బి.ఏ., బి.ఎల్.,
వాదితరపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ గౌ॥ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి:కదిరి

O.S.No.272/2021

Between:

చీమలమూడి శ్రీనివాసులు S/o సి.ఉత్తన్న, R/at D.No.1/776-1A బైపాస్ రోడ్, కదిరి టౌన్ మరియు మండలం శ్రీ సత్యసాయి జిల్లా. ...Plaintiff

మరియు

కమతం దేవానందం S/o కె.లక్ష్మన్న, R/at D.No.1/1135-63-A, మద్రాస్ చర్చిరోడ్, అడపాల వీధి, కదిరి టౌన్ మరియు మండలం శ్రీ సత్యసాయి జిల్లా. ...Defendants

పై దావాలోని ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలోని వాది, తనకి రావలసిన ప్రామిసరీ బాకీ వసూలూ నిమిత్తము ప్రతివాది అయినా మీ పైన పై కోర్టులో దావా వేసియున్నారు. పై దావాను ఘనమైన కోర్టువారు 16-03-2023 తేదీన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరు 16-03-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకి స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టువారు పై దావాను మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:16-03-2023

జి.గురులింగస్వామి, బి.ఏ., బి.ఎల్.,
వాదితరపు వకీలు, కదిరి.

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జిఎల్. నరసింహులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

విభజన హామీలు, ప్రత్యేక హోదా సాధనకై ప్రజా సంఘాలు, వామపక్షాలు తలపెట్టిన బస్సు యాత్రను విజయవంత చేద్దామని సిపిఎం, సిపిఐ నాయకులు జిఎల్ నరసింహులు, వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హోంలో విద్యార్థి ,యువజన సంఘాలు, ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రత్యేక హోదా సాధన సమితి జిల్లా కన్వీనర్ యం.వేమయ్య, ఎస్కేయూ ప్రొఫెసర్ సదాశివరెడ్డి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శివారెడ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిచేసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఆవిషయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. వెనుకబడిన రాయల సీమ, ఉత్తరాంధ్రలోని ఏడు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు కొత్త రాజధాని అభివృద్ధి కోసం నిధులు, పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టంలోని హామీల కోసం సమర శంఖారావాన్ని ఈ నెల 20 తేదీ నుండి ఫిబ్రవరి 5 వరకు హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్ నరసింహులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగార్జున, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబ్జాన్ , తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు బాబ్జాన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజా, కుళ్లాయప్ప, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనకు చరమగీతం : టిడిపి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

బుక్కపట్నం : వైసీపీ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జోస్యం చెప్పారు. మంగళవారం మండల పరిధిలోని మారాల గ్రామపంచాయతీలో నిర్వహించిన ఇదేం ఖర్మ మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వానికి ఇదే ఆఖరి చాన్స్ అన్న చందంగా తయారైదన్నారు. ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , నాయకులు అప్పస్వామి, మీసాల మురళి, బొట్టు కిష్టప్ప, సయ్యద్‌బాషా, సోము, శివారెడ్డి , తెలుగు యువత నాయకులు సతీష్ రాయల్, రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : అరాచక జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించుదామని టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్ర బొమ్మనహళ్లి గ్రామంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను మోసం చేసాడని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని 'విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, నాయకులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, రొద్దం నరసింహులు, నరసింహమూర్తి, మల్లికార్జున, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : రాష్ట్రం బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని 29వ వార్డులో మంగళవారం ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఫణికుమార్, కేశగాళ్ల శ్రీనివాసులు, కేతినేని రాజ ముద్దుకృష్ణ, ఎర్రిస్వామి, మల్లికార్జున, చంద్రశేఖర్, భద్రి తదితరులు పాల్గొన్నారు.